విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 06, జనవరి 2024

అక్రమార్కుల ఆట కట్టించేందుకే రైతు సంఘం మహాసభలు

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

విశాలాంధ్ర -నంద్యాల: నంద్యాల జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ విత్తనాల ముఠా నాయకుడు పోచా బ్రహ్మానందరెడ్డి అక్రమాలు, రైతు దోపిడీలు, ప్రభుత్వ భూములు అడ్డదారుల్లో దోచుకుంటున్న బీకే.సింగ్ ఆగడాలు (అక్రమార్కులు) అరికట్టేందుకు కార్యాచరణ రూపొందించుకొని ఉద్యమాలు ద్వారా వీరి అవినీతి అక్రమాలను అరికట్టేందుకు ఆరో తేదీ బనగానపల్లెలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు,జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబాఫక్రుద్దీన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాతో పాటు ఇతర రాష్ట్రాలలో నకిలీ విత్తనాల వ్యాపారాలను అభివృద్ధి చేసేందుకు పార్లమెంటు సభ్యునిగా కోట్ల రూపాయలు అధికార పార్టీనాయకులకు ఇచ్చి పార్లమెంటు సభ్యునిగా ఎన్నికయి మూడు పువ్వులు ఆరు కాయలుగా నకిలీ విత్తనాల వ్యాపారం అభివృద్ధి చేసుకున్నాడని, అదే తరహాలో రెవెన్యూ అధికారులను తన డబ్బులతో లొంగదీసుకుని ప్రభుత్వ భూములను కబ్జాలు చేసుకుని ప్లాట్లుగా అమ్ముకుంటున్న అగ్రసేని, తిరుమల ఎస్టేట్ యాజమాని బీకేసింగ్ అక్రమాలకు అంతులేకుండా పోయిందన్నారు. వీరి ఆగడాలను అడ్డుకట్ట వేసేందుకు నేటి నుండి బనగానపల్లె పట్టణంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలలో కార్యాచరణ రూపొందించుకొని అలాగే రైతుల పట్ల దోపిడీ దుర్మార్గాలతో పాలిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను సమగ్రంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు ఈ మహాసభలు దోహదపడతాయన్నారు. జిల్లాలోని రైతులందరూ ఈ మహాసభలను జయప్రదం చేసేందుకు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.

రైల్వే భూగర్భ వంతెన నిర్మాణం నిలిపేయండి

విశాలాంధ్ర-డోన్: వెంకటనాయునిపల్లె రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి (రైల్వే భూగర్భ వంతెన) నిర్మాణం తక్షణమే ఆపాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు డిమాండ్ చేశారు. వెంకటనాయునిపల్లి రైల్వే బ్రిడ్జి ని అండర్ పాస్ బ్రిడ్జిగా మారుస్తూ రైల్వే ఉన్నతాధికారులు పనులు చేపట్టారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని, రైల్వే అధికారులు యధావిధిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అండర్ పాస్ బ్రిడ్జిని రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం సీపీఐ బృందం అక్కడ జరుగుతున్న పనులు ఆపాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.రామాంజనేయులుతోపాటు మండల కార్యదర్శి పులిశేఖర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ ప్రాంత గ్రామాల ప్రజలకు ఇబ్బంది లేకుండా రైల్వే బ్రిడ్జిని యధావిధిగా కొనసాగించాలన్నారు. అండర్ బ్రిడ్జితో అనేక రకాల సమస్యలు ఎదురవుతాయని కోరారు. ఈ విషయాన్ని రైల్వే అధికారులకు, రెవెన్యూ శాఖకు ఎన్నోసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి నారాయణ, కామగానికుంట్ల ఎంపీటీసీ మెంబర్ చల్లా పార్వతమ్మ, వెంకట నాయునిపల్లె వైసీపీ నాయ కులు. రామ్ కుమార్, తిరుపాలు,రవి,శ్రీనివాసులు, టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, కామగానికుంట్ల వైసీపీ నాయకులు హనుమంత్ రెడ్డి, బాలు, సీపీఐ వరదరాజులు, చల్లా సురేష్, వంజ మోహన్,సూర్యచంద్ర, రామాంజనేయులు, రామకృష్ణ, రాజేష్, తిమ్మాపురం టిడిపి వెంకటేష , రామశివుడు, వెంకట నాయునిపల్లె కామగానికుంట్ల, తిమ్మాపురం, ఆవులదొడ్డి, గువ్వలకుంట్ల, బోగోలు, చెర్ల కొత్తూరు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బొజ్జాపై అక్రమ కేసులు బనాయించిన పోలీసులను సస్పెండ్ చేయాలి

జిల్లా సీపీఐ కార్యదర్శి రంగనాయుడు

విశాలాంధ్ర -బనగానపల్లె : సిద్దేశ్వరం అలుగు అలుగు నిర్మాణం కోసం పోరాటం చేసిన రైతు సంఘం నాయకుడు బొజ్జా దశరథ రామిరెడ్డిపై అక్రమ కేసులు బనాయించిన పోలీసులను సస్పెండ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు రాయలసీమ ప్రాంతానికిరైతులకు వరప్రసాదమైన సిద్దేశ్వర ఆలుగు నిర్మాణం చేపట్టడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.ఒకవైపు ఉయ్యాల వంతెన అని కేంద్రం ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. బ్రిడ్జినిర్మాణం చేపట్టాలని పోరాటం చేస్తున్న రైతు ఉద్యమ నాయకుడు బొజ్జాని అక్రమంగా అరెస్టు చేయడం వైసీపీ ప్రభుత్వానికి దుర్మార్గమైన చర్యన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో రైతులు వైసీపీ ప్రభుత్వాన్ని ఓడిస్తారని హెచ్చరించారు.జిల్లాలో రైతులు తీవ్రమైన కరువు బారిన పడి అల్లాడుతున్నారన్నారు. అలాంటి వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతులను ఆదుకోవాల్సిన మంత్రులు, ఎమ్మెల్యేలు బస్సు యాత్రల పేరుతో ప్రచార ఆర్భాటాలు నిర్వహిస్తూ మరొక్కసారి ప్రజలు మోసం చేయడానికి సిద్ధమవుతున్నారని ఆయన విమర్శించారు. రైతులు మోసం చేస్తూ రైతులకు నకిలీ విత్తనాలు అమ్ముతూ నకిలీ విత్తనాలు అమ్మే వారికి ముఠా నాయకుడుగా ఉన్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డికి రెడ్ కార్పెట్ వేసి మరింత దోచుకోమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకరించడం హాస్యాస్పదంగా ఉందని ఘాటుగా విమర్శించారు.జిల్లాలో రైతాంగ సమస్యలపరిష్కారానికి బనగానపల్లెలో రైతు సంఘం ప్రథమమహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య హాజరవుతున్నట్లు తెలిపారు. నిత్యం కరువుకోరాలకు విలయ తాండమైన డోను ప్యాపిలి మండలాలు కరువు మండలాలుగా ప్రకటించకపోవడం మంత్రి బుగ్గనకు సిగ్గుచేటని వారు ఆరోపించారు.బనగానపల్లె నియోజకవర్గంలో కేవలంబనగానపల్లె మండలాన్ని కరువు మండలంగా ప్రకటించారు. కొలిమిగుండ్ల, సంజామల మండలాల్లో కరువు ఛాయలు ఉన్నకరువు మండలాలుగా ప్రకటన కోసం స్థానిక శాసనసభ్యుడు కాటసాని రామి రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశయాస్పదంగా ఉందని వారన్నారు. నేటి రైతు మహాసభలో రైతుల సమస్యలు చర్చించి రైతన్నలును ఆదుకోవడం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీ జిల్లా సమితి సభ్యులు సంజీవులు, శివయ్య ,బాలకృష్ణ, రైతు సంఘం నాయకుడు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-చాగలమర్రి : స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన 9వ తరగతి విద్యార్థిని నవ్యశ్రీకి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వారు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఆర్థికసాయం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కోటయ్య మాట్లాడుతూ ఈవిద్యార్థిని జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల 10న రాజస్థాన్ రాష్ట్రంలోని బికనీర్ నందు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు శివశంకర్, ఐడికె శాస్త్రి, మహబూబ్‌బాషా, వై శ్రీనివాసులు, నారాయణరెడ్డి, సురేష్ అప్ప, అంబటి రాజశేఖర్‌రెడ్డి, మోహన్ రాజు, పిడి దాదాపీర్,పిఈటి భారతి పాల్గొన్నారు.

హత్య కేసులో ముద్దాయిల అరెస్ట్

విశాలాంధ్ర – డోన్‌రూరల్: డిసెంబర్ 31వ తేదీ హత్యకు గురైన ఎరుకలి కావడి ఖాదర్ హత్య కేసులో 14 మందిలో 13 మంది నిందితులను అరెస్ట్ చేశామని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉంగరానిగుండ్ల గ్రామంలో కుల వివక్ష మరియు పాత కేసులలో రాజీ కానందుకు కక్షపూరితంగానే హత్య జరిగినట్లు డీఎస్పీ వివరించారు. కేసులో మెట్ల పెద్ద ఓబులేసు, తలారి సిసింద్రీ, యాదవబోయిన నవీన్‌కుమార్, మెట్ల మధు, చిన్న మద్దయ్య, షేక్ అబ్దుల్, షేక్ ఖాజా, షేక్ అహ్మద్‌వలి, షేక్ షరీఫ్, మెట్ట మనోహర్, బోయ రంగస్వామి, గొల్ల పవన్‌కుమార్, బోయ ఆంజనయ్యలను టిడ్కో గృహాల వద్ద అరెస్టు చేశామన్నారు. మరొ నిందితుడు పరారీలో ఉన్నాడని తెలిపారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోర్టుకు అప్పగించడం జరుగుతుందని డీఎస్పీ వివరించారు. పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్, టౌన్ ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి, రూరల్ ఎస్ఐ సుధాకర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దవెంతుర్ల సర్పంచ్‌గా లక్ష్మీదేవి

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల: మండలంలోని పెద్దవెంతుర్ల సర్పంచ్‌గా ఎస్. లక్ష్మీదేవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్‌గా నియమిస్తూ ఎంపీడీవో సాయికృష్ణ ధ్రువీకరణ పత్రం అందజేశారు. పెద్దవెంతుర్ల సర్పంచ్‌గా ఉన్న పద్మాంజలి అనారోగ్య కారణాలతో తన పదవికి ఇటీవలే రాజీనామా చేశారు. దీంతో ఉప సర్పంచ్‌గా ఉన్న లక్ష్మీదేవిని గ్రామ సర్పంచ్‌గా నియమించారు.

ఉపాధి పనులపై సామాజిక బహిరంగ సభ

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై 17వ సామాజిక తనిఖీ ప్రజావేదికను శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీవో సాయికృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సామాజిక తనిఖీ సభలో పీడీ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని ఆయా గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వేతనాల కింద రు 4.60 కోట్లు, మెటీరియల్ కిందరు రూ.1.60 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఖర్చుపై గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందాలు వివరాలు సేకరించాయన్నారు. వివరాల నివేదికల ఆధారంగా తనిఖీలో 35,021 వీళ్లను రికవరీకి ఆదేశించినట్లు తెలిపారు.ప్రజావేదికలో ఏపీడీ సాంబశివరావు, డీవీవో బాలాజీ నాయక్, ఎస్ఆర్‌పి కన్నారెడ్డి, ఏపీవో గంగన్న, ఈసీ రాజబాబు, డిఆర్పీలు, టిఏలు, ఎఫ్ ఏలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

విశాలాంధ్ర- ప్యాపిలి: మండల పరిధిలోని ఊటకొండ లో శుక్రవారం విద్యు దాఘాతంతో రైతు గంగరాజు 55 అనే రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. గంగరాజు తన పొలంలో గొర్రెలను మేపుతూ వాటికి రోజు మాదిరిగానే నీళ్ళు తాపేందుకు తొట్టిలో వదిలేందుకు మోటార్ దగ్గరకు వెళ్లి స్విచ్ ఆన్ చేయగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. మృతుడికి భార్య మహేశ్వరి, కుమారుడు, కూతురు ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు జలదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీరాముడి అక్షింతలు ఇంటింటికి పంపిణీ



విశాలాంధ్ర-పాణ్యం: మండల పరిధిలోని ఎస్.కొత్తూరు,అనుపూరు, అహల్యపురం గ్రామాల్లో శుక్రవారం అయోధ్య రాము డి పవిత్ర అక్షింతలను కొత్తూరు శ్రీ సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి ప్రధాన అర్చకులు నారాయణ స్వామి ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో భాజా భజంత్రీలతో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు ప్రతి గ్రామానికి అయోధ్య రాముడి పూజిత పవిత్ర అక్షింతలను పంపడం జరిగిందని అన్నారు. అలాగే ఆ మూడు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి శ్రీరాముడి అక్షింతలను అక్షింతలను పంచామన్నారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠ ఉండడంతో ప్రతి ఇంటికి పంపిన అక్షింతలను పూజా కార్యక్రమాలు చేసి స్వామి వారి దగ్గర సమర్పించాలన్నారు.

కార్యక్రమంలో అర్చకులు కిట్టయ్య స్వామి, సుబ్బయ్య స్వామి,రోహిత్ స్వామి, గ్రామ ప్రజలు రామసుబ్బారెడ్డి,మిలిటరీ సుబ్బారెడ్డి, పురుషోత్తం రెడ్డి, భక్తాదులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

జొన్నల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

విశాలాంధ్ర-చాగలమర్రి : ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా పౌర సరఫరాల శాఖ అనుసంధానంతో రెండు లేదా మూడు రైతు భరోసా కేంద్రాలు క్లస్టర్‌గా చేసుకొని రైతుభరోసా కేంద్రం పరిధిలో జొన్నకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు త్వరలో ప్రారంభించడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి రంగనేతాజి తెలిపారు. మండలంలోని పెద్దవంగలి రైతు భరోసా కేంద్రం నందు గ్రామ స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈసమావేశంలో మండల వ్యవసాయ అధికారి రంగనేతాజి మాట్లాడుతూ జొన్న కొనుగోలు కేంద్రంలో అమ్మకోదలచిన రైతులు తప్పకుండా ఈ పంట నమోదు చేసుకొనవలెనన్నారు. కొనుగోలుకు సంబంధించి నాణ్యతా ప్రమాణాలు ఆధారంగా క్వింటాలు రూ. 3180(హైబ్రిడ్ రకం) మద్దతు ధర ప్రకటించడం జరిగింది అని తెలిపారు. అదే విధంగా ప్రస్తుత రబీ పంట కాలానికి సంబంధించి ఈపంట నమోదు చేసుకోని వారు తప్పక చేసుకోవాలన్నారు. మండలంలో పంట రుణం తీసుకోని రైతులు ఎవరైన ఉన్నచో ప్రభుత్వం వారికి కె.సి.సి.కార్డులు అందించి లోన్ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలియజేసారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి -కె.రామాంజనేయులు

విశాలాంధ్ర-డోన్:తరతరాలుగా ఎంతో నైపుణ్యంతో వృత్తులు కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్న చేతి వృత్తిదారుల సమస్యలు ప్రభుత్వాలు పరిష్కరించాలని చేతి వృత్తిదారుల సమాఖ్య ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు డిమాండ్ చేశారు.శుక్రవారం డోన్ పట్టణంలోని నక్కి రామన్న భవనం లో చేతివృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ముద్రించిన 2024 సంవత్సర నూతన క్యాలెండర్‌ను చేతి వృత్తిదారుల సమాఖ్య ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు విడుదల చేశారు. అనంతరం కె.రామాంజనేయులు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక మార్పులు లేని పురాతన కాలం నుండి ఎంతో నైపుణ్యంతో చేతి వృత్తిదారులు తమ వృత్తుల ద్వారా సమాజానికి సేవలందిస్తున్నారన్నారు. పారిశ్రామిక విప్లవం తరువాత వచ్చిన నూతన యంత్ర పరికరాలను కొనుగోలు చేయడానికి సొంత ఆర్థిక పరిస్థితి సహకరించక వీటిని కొనుగోలు చేయడానికి అవసరమైన ఆర్థికసాయం ప్రభుత్వాలు అందించకపోవడంతో పాత పరికరాలతో తమ వృత్తులను కొనసాగించలేని నిస్సహాయ స్థితిలో ఉండడంతో వచ్చిన కార్పొరేట్ వ్యాపారులు నేరుగా ఉత్పత్తి రంగాల్లో ప్రవేశించి చేతి వృత్తులు కబలిస్తున్నారన్నారు. ఈ పోటీని తట్టుకొని ఈవృత్తులు కాపాడుకొని జీవనం కొనసాగించే లేక సాధ్యం గాక ప్రత్యామ్న్యంగా ఇతర వ్యాపారంలోకి వెళ్లి చాలీచాలని ఆదాయంతో అర్ధాకలితో జీవిస్తున్నారన్నారు. చేతి వృత్తిదారులను ఆదుకొని ఆ వృత్తులను కాపాడలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమాఖ్య నంద్యాల జిల్లా కార్యదర్శి ఎం.రామ్మోహన్, డోన్ సిపిఐ మండల కార్యదర్శి ఎస్. పులి శేఖర్, డోన్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి వరదరాజులు, చల్లా సురేష్, ఏఐవైఎఫ్ నాయకులు రాఘవేంద్ర, విజయ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సిద్ధార్థ ,చేతి వృత్తిదారులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర – నంద్యాల: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండని, వాటికి సంబంధించిన రాష్ట్ర మహాసభల పోస్టర్లను రైతు సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నంద్యాల సీపీఐ కార్యాలయంలో జిల్లా కమిటీ ఇన్చార్జ్ కె భాస్కర్, కో-కన్వీనర్ సోమన్నలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) 18వ రాష్ట్ర మహాసభలు 8, 9,10 తేదీల్లో రాజమండ్రిలో జరగనున్నట్లు తెలిపారు. తీవ్రవర్షాభావ కరువు పరిస్థితులలో జరుపుకుంటున్న ఈ 18వ రాష్ట్ర మహా సభలు రైతు ఉద్యమాలు, పోరాటాలకు నాంది కానున్నాయన్నారు. రైతులకు కల్తీ లేని విత్తనాలు, ఎరువు మందులు అందించడంలో ప్రతిఏటా ప్రభుత్వాలు విఫలం చెందుతూనే ఉన్నాయన్నారు. ప్రతిఏటా రైతు నష్టపోతునే ఉన్నాడని, మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లు ప్రకృతి వైపరీత్యాలతో రైతు ప్రతి సంవత్సరం కుదేలవుతున్నాడని పేర్కొన్నారు. జిల్లా రుద్రవరం మండలం చిన్నకంబలూరులో అప్పుల బాధతో మరణించిన యువ రైతు నాగప్రసాద్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కమిటీ ఇన్చార్జ్ కె.భాస్కర్,కో-కన్వీనర్ సోమన్న డిమాండ్ చేశారు.

ఆత్మకూరు రూరల్ : జిల్లా మహాసభలకు ముఖ్యఅతిథులుగా విచ్చేయుచున్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్య సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు. ఈనెల 6న బనగానపల్లెలో జరిగే రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐకార్యాలయంలో సీపీఐ తాలూకా నాయకులు టి.ప్రతాప్ అధ్యక్షతన జరి గింది.ఆత్మకూరు సభలో మాట్లాడుతున్న రైతుసంగం జిల్లా తాత్కాలిక ఇంచార్జ్ కె భాస్కర్ కో-కన్వీనర్ సోమన్న జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాంమూర్తి ఏఐటీయూసీ రాష్ట్రకార్యదర్శి రమేష్‌బాబు సమావేశంలో ఆత్మకూరు రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కే.ఏసుదానం ప్రధాన కార్యదర్శిగా కె వెంకట శివుడులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ 18వ రాష్ట్ర మహాసభలు ఈనెల 8 9 10 తేదీలలో రాజమండ్రి పట్టణంలో జరుగునున్నాయి తీవ్ర వర్షాభావ కరువు పరిస్థితులలో జరుపుకుంటున్న ఈ 18వ రాష్ట్ర మహాసభలు రైతు ఉద్యమాలకు పోరాటాలకు నాంది కానున్నా యన్నారు. ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శిగా కె వెంకట శివుడు అధ్యక్షులుగా యేసుదానం ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శిగా కే సుంకన్న లనుకోశాధికారి గా ముత్తు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో రైతుకమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించిన తహసీల్దార్

విశాలాంధ్ర-పాములపాడు: మండల కేంద్రమైన పాములపాడులోని తహసీల్దార్ కార్యాలయంలో విశాలాంధ్ర జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ మండల విలేకరి జీవి.నాగయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రత్న రాధిక, డిప్యూటీ తాహాసిల్దార్ పఠాన్‌బాబు, డీటీ రామచంద్రయ్య, ఆర్ఐ.సుజాతభాయి, వీఆర్వోలు ఎస్.గౌసాని, బి.కలిముల్లా,శేఖర్, స్వాములు,జి.సుందరరాజు, రాము, సేవాభారతి యూత్ రూరల్‌డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఎస్. షర్ఫద్దీన్ అలి పాల్గొని క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రత్న రాధిక మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక 1952లో ఏర్పడి కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల సమస్యలను వార్తలు రూపంలో ప్రచురించడమే కాకుండా జాతీయ అంతర్జాతీయ వార్తలతో పాటు వాస్తవకథనాలు వెలువరిస్తుందని ప్రజల పక్షాన నిలుస్తూ వారి సమస్యల కొరకు నిరంతరం పోరాడుతున్న పత్రికని అలాంటి పత్రిక క్యాలండర్ ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకమని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీశైలం విలేఖరి వెంకట శివుడు, సోషల్ వర్కర్ ముద్రగడ. శ్రీనివాసరావు, రిటైర్డ్ హెచ్ఎం జాల. కృష్ణమూర్తి,ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-బేతంచెర్ల: మండల కేంద్రమైన బేతంచెర్లలోని స్థానిక వైసీపీ కార్యాలయంలోని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చొరవతో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయిన చెక్కులు శుక్రవారం ఎంపీపీ బుగ్గన నాగ భూషణం రెడ్డి ఆధ్వర్యంలో పాపసాని రామిరెడ్డికి రూ 1.20 లక్షలు,ఏ.ఎస్.రామిరెడ్డికి రూ.1.20 లక్షలు, గోరుమానుకొండ తాండకు చెందిన మల్లయ్య నాయక్ కు రూ.70 వేలు,ముసలాయ చెరువు గ్రామానికి చెందిన రామభూపాల్‌రెడ్డికి రూ.50 వేల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ కమిటీ సభ్యులు ముర్తుజా వలి, సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ,గోరుమాను కొండ సర్పంచ్ కోడె వెంకటేశులు, ముద్దవరం వైసీపీ నాయకులు కుమార్ రెడ్డి, తదితరులు,పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తాం

విశాలాంధ్ర-డోన్:మున్సిపల్ కార్మిక సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి సుంకయ్య, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీ నారాయణ, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పుల్లయ్యలు అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 3 వరోజు శుక్ర వారం కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మెకు పుల్లయ్య అధ్యక్ష వహించారు. ఈసందర్భంగా పి.సుంకయ్య,ఎస్. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత సమ్మె సంద ర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కారం చేసి కార్మికుల ఆదుకోవాలని, అలా కాకుండా ఉద్యోగాల నుంచి తీసేస్తామని, జీతాలు కట్ చేస్తామని పోలీసులతో బెదిరించడం ఇలాంటివి మానుకోవాలని వారు కోరారు.కరోనా సందర్భంలో కార్మి కులు కాలువలు, రోడ్లు, డ్రైనేజీ, క్లీనింగ్‌తో పాటు కరోనా సమయంలో మరణిం చిన డెడ్ బాడీ లు కూడా ప్రాణాలకు తెగించి అంత్యక్రియలు చేశారని, అప్పుడేమో సన్మానాలు చేశారని, ఇప్పుడేమో ఉద్యోగులను తొలగిస్తామంటున్నారని, ఇదేక్కడి న్యాయమో సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పాలన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచమనడం కార్మికుల హక్కు అని పాలకులకు తెలియదా ప్రశ్నిం చారు. న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాన్నారు.లేని పక్షంలో ప్రజలతో రోడ్లు, కాలువలు, డ్రైనేజీ, వాటర్, వీధిలైట్లు సమస్య ప్రజల నుండి ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గౌస్, హరి,యోహన్,ఏసంజీవ్ కుమార్, అజయ్ రెడ్డి భాస్కర్ ఇస్మాయిల్ సురేష్ సిరీస్, రంగస్వామి, చంద్ర, మాలతి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

నంద్యాల జిల్లా నుంచే సీఎం జగన్ పతనం ప్రారంభం

బాబు రాక ఏర్పాట్లు పరిశీలన
9న ఆళ్లగడ్డలో చంద్రబాబు బహిరంగ సభ

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు"రా కదలిరా" కార్యక్రమంలో భాగంగా ఈనెల9న ఆళ్లగడ్డ పట్టణానికి రానున్నారు. పట్టణ శివారులో ఉన్న బిబిఆర్ స్కూల్ ఎదురుగా ఉన్న మైదానంలో బహిరంగ సభకు సంబంధిం చిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్ నాయుడుతో మాజీ మంత్రి ఫరూక్, ఉమ్మడి కర్నూలు జిల్లా ఇన్చార్జి ప్రభాకర్ చౌదరి, నంద్యాల పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, గౌరు వెంకట్ రెడ్డి, శ్రీశైలం ఇన్చార్జి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, డోన్ ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి, అబ్జర్వర్ పోతుల రవిలు శుక్రవారం సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. వేదిక ఎక్కడ ఉండాలి తదితర అంశాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ప్రభాకర్ చౌదరి తో పాటు పరిశీలకులు, జిల్లా నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. 25 ఏళ్ల తర్వాత ఆళ్లగడ్డ సభ ద్వారా చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్నామన్నారు. తమ అధినేత చంద్రబాబును నంద్యాలలో అరెస్టు చేశారని, ముఖ్యమంత్రి జగన్ పతనం నంద్యాల నుంచే మొదలవుతుందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పాటు నంద్యాల పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రావాలన్నారు. టిడిపి కోఆర్డినేటర్ ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ ఎన్నికల శంఖారావంలో భాగంగా ప్రతి పార్లమెంటులో మా అధినేత చంద్రబాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బహిరంగ సభలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల యొక్క సంక్షేమాన్ని, అభివృద్ధిని తెలుగుదేశం పార్టీ భరోసా తీసుకుంటుందని, ప్రజలతో చెప్పేందుకే చంద్రబాబు నాయుడు ఇక్కడకు వస్తున్నారన్నారు. లక్ష మందితో బహిరంగ సభ నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశామని ఆయన అన్నారు. అనంతరం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ నివాసంలో నాయకులందరూ సమావేశమై బహిరంగ సభకు ఏర్పాట్లకు సంబంధించి దిశా, నిర్దేశాలను చర్చించుకున్నారు.

ఈకార్యక్రమంలో చాగల మర్రి, శిరివెళ్ల టీడీపీ ఇన్చార్జిలు నరసింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ చేతుల మీదుగా విశాలాంధ్ర డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కర్నూలు : 2024 నూతన సంవత్సర విశాలాంధ్ర డైరీని శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో విశాలాంధ్ర పత్రిక బ్రాంచ్ మేనేజర్ నాగరాజు, బ్యూరో ఇన్చార్జ్ శ్రీనివాసులు గౌడ్ కర్నూల్ సిటీ పాత్రికేయుడు బి.రఘురామయ్య, సబ్ ఎడిటర్లు కే.జయబాబు, జీ.మునిస్వామి, కార్యాలయ సిబ్బంది రమేష్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు వద్దు.. ఉచిత కరెంటు ముద్దు

▶▶తప్పుడు కేసులను ఎత్తివేయాలి
▶▶ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య

విశాలాంధ్ర - ఆస్పరి : వ్యవసాయ బోర్ లకు విద్యుత్తు స్మార్ట్ మీటర్లు వద్దని.. రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్తు మేలు అని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య అన్నారు. శుక్రవారం స్థానిక సబ్ స్టేషన్ ముందు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్థానిక సిపిఐ కార్యాలయం నుండి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రంగప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షిలు మాట్లాడుతూ అతివృష్టి అనావృష్టి కారణంగా రైతులు పంటలకు పెట్టిన పెట్టుబడులు కూడా

చేతికి దక్కక, అరకొర వర్షాలతో వచ్చిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పులు పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న సమయంలో వైసీపీ ప్రభుత్వం బోరు బావులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం చాలా దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నగుదు బదిలీ పథకాన్ని రద్దు చేయాలన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులు పక్షాన ప్రజలపై ఎలాంటి చార్జీలు పెంచనని హామీ ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. రైతులకు శాపంగా మారిన జీవో నెంబర్ 21 తక్షణమే రద్దు చేయాలని, పెంచిన విద్యుత్ సర్ చార్జీలను తక్షణమే తగ్గించాలని వ్యవసాయ బోర్ల దగ్గర స్మార్ట్ మీటర్లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్‌శాఖ ఏఈ మల్లికార్జునకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు అంజన్నయ్య, ఉరుకుందప్ప, బ్రహ్మయ్య, బి.ఉరుకుందప్ప, శివన్న, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి, రాజశేఖర్, నాయకులు హనుమంతు, నరసప్ప, గిడ్డయ్య, రామాంజిని, కృష్ణ, మల్లి, గోపాల్, దస్తగిరి, రామచంద్ర, అంజనేయ, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మన్న, రమేష్, రంగన్న, ఇస్మాయిల్, దస్తగిరి, బీరప్పలు పాల్గొన్నారు.

రైతుల పాలిట రాక్షసురుడు జగన్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఈనెల 8,9,10 తేదీలలో రాజమండ్రిలో జరుగు రైతుసంఘం రాష్ట్ర మహా సభలు జయప్రదం చేయాలని ఏపీ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పీ.రామచంద్రయ్య,రాష్ట్రకార్యదర్శి కె.జగన్నాధం, జిల్లా అధ్యక్షకార్యదర్శులు నాగేంద్రయ్య, పంపన్న గౌడ్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మహాసభలకు ఏ.ఐ.కే.ఎస్ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ హాజరవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 26 జిల్లాల నుండి 600 మంది ప్రతిధులతో ఈ మహాసభ జరగబోతున్నార న్నారు. ఈ మహాసభకు గ్రామ, మండల స్థాయి నుంచి రైతు నాయకులు హాజరవుతున్నారన్నారు. ఈ మహాసభలో రైతు లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి తీర్మానాలు చేసి పోరాట కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుం దన్నారు. రాష్ట్రంలో 460 మండలాలలో,18 జిల్లాల్లో తీవ్రమైన కరువు ఏర్పడింది. కానీ కేవలం 103 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి ఒక రూపాయి కూడా కరువు సహాయ చర్యలు చేపట్టలేదని తెలిపారు. కరువు సహాయ నిధులు విడుదల చేయలేదంటే మన ముఖ్యమంత్రి ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడో అర్థమవుతున్నదన్నారు. కర్నూలు జిల్లాలో గత రెండు రోజుల నుండి రైతులు పొలాల్లో పంపు సెట్లకు బిగిస్తే రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీటర్లను పగలగొట్టమే కాకుండా విద్యుత్ అధికారులు గ్రామాల్లోకి రాకుండా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్య పైన కూడా చర్చించి రైతుల పొలాలకు మీటర్లు వద్దు అని ఒక పోరాట కార్యక్రమాన్ని రూపొందించి,26 జిల్లాల్లో కూడా రైతుల పంపు సెట్లకు బిగించే మీటర్లకు వ్యతిరేకంగా, విద్యుత్ అధికారులు గ్రామాలకు రాకుండా అడ్డుకొని నిలువరించే పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామన్నారు.

మీ పిల్లల్లో టాలెంట్ ఉందా..? వెంటనే వీడియో తీసి పోస్ట్ చేయండి

విశాలాంధ్ర - కర్నూల్ : తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త కార్యక్రమాలు అందించడంలో ముందుండే జీ తెలుగు ప్రతిభావంతులను ప్రోత్సహించడంలోనూ తన పాత్ర పోషిస్తుంది. జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో మీ ముందుకు వచ్చేస్తోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోంది. చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్ల ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

మద్యం బాటిల్స్ ఎమ్మార్పీ రేటుకంటే అధికంగా వసూళ్లు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని వైన్ షాపులో మద్యం బాటిల్లను ఎమ్మార్పీ రేటుకంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెద్దకడబూ రులోని వైన్ షాపలో పని చేస్తున్న నరేష్,మహేష్ వీరేష్,మహబూబ్ లు మద్యం బాటిల్లను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మకుండా మద్యం ప్రియుల కళ్లు కప్పి అధికంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. గట్టిగా అడిగితే మాకు ఎమ్మెల్యే ఉన్నాడు,ఎవరికైనా చెప్పండి మమ్మల్ని ఏమీ చేసుకో లేరని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. వైన్ షాపులో ఇన్ని జరుగు తున్నా ప్రభుత్వం గానీ,అధికారులు గానీ చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వైన్ షాపును తనిఖీ చేసి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న నరేష్, మహేష్,వీరేష్, మహబూబ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే మద్యం దుకాణాన్ని ఊరుబయట నియమించాలని డిమాండ్ చేశారు.

ఉపాధి హామీ పనులను చేపట్టాలి

విశాలాంధ్ర - పత్తికొండ : ఉపాధి హామీ పనులు చేపట్టి, వలసలను నివారించాలని వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారన్నలు డిమాండ్ చేశారు. శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కవితకు, ఏపీఓలకు వేరువేరుగా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్ర కరువు ఏర్పడిందన్నారు. గ్రామాలలో ఉపాధి పనులు లేక సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని, తక్షణమే ఉపాధి హామీ పనులను చేపట్టి వలసలను నివారించాలన్నారు. ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచి రోజుకి కనీస వేతనం 500 రూపా యలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసింహులు పాల్గొన్నారు.

రవీంద్ర కళాశాలలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగర శివారులోని వెంకయ్య పల్లి రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం హెల్త్ క్లబ్ స్వస్థ,ఎన్.ఎస్.ఎస్ యూనిట్ సహకారంతో రక్తదాన కార్యక్రమం మరియు బ్లడ్ గ్రూప్ గుర్తింపు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. ఈ. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ రక్తదానం సామాజిక బాధ్యత అని చెప్పారు. రక్తదానం చేయటం వలన ఆపదలో ఉన్న వారిని కాపాడుకోవచ్చని తెలిపారు. స్వచ్ఛంద రక్తదానం ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడుతున్నందుకు కళాశాల చైర్మన్ జి.వి.ఎం మోహన్ కుమార్ విద్యార్థులను అభినందించారు. 200 మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ గుర్తింపు పరీక్షలు నిర్వహించారు. 30 మంది విద్యార్థినీలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె. ఉష శ్రీ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అహల్య, హెల్త్ క్లబ్ స్వస్థ కో ఆర్డినేటర్ ఆర్ దీప్తి, ప్రేమ, మన్విపాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని రక్షిద్దాం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ మహదేవప్ప, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వీర చంద్ర యాదవ్ సూచించారు. ఎస్టియు వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని లక్ష మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని బల్లెకల్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యన్నా,మధిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నం ప్రధానోపాధ్యాయుల ,పాఠశాలల కాంపౌండ్ లో 50 మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్టియు ఉపాధ్యాయులు సుంకన్న, గోపాల్,సుధాకర్ బాబు, ఈరన్న గౌడ్ తదితరులు ఉన్నారు.

తిక్కారెడ్డికి ఎమ్మెల్యే సవాల్

మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డికి సవాల్ విసిరారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వైఎస్ఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం డీఎల్ డీఓ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిపై చర్చకు తాను కూడా అవసరంలేదని, తన అనుచరులనే పంపుతానని తిక్కారెడ్డి సిద్ధమా అని సవాల్ చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఏకష్టమొచ్చినా రాంపురం రెడ్డి సోదరులు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. టీడీపీలో ఎమ్మెల్యే టికెట్ కోసం ముగ్గురు పోటీ పడుతున్నారని, తనకే గ్యారెంటీ లేదన్న విషయాన్ని మరిచిపోయిన తిక్కారెడ్డి నియోజకవర్గ ప్రజలభవిష్యత్తుకు గ్యారెంటీ ఎలా ఇస్తారో అర్థం చేసుకోవాలని ప్రజలను కోరారు. మాట ఇస్తే తప్పని నైజం రాంపురం రెడ్డి సోదరులదని గుర్తు చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి రాష్ట్ర ప్రజల చెవిలో పువ్వు పెట్టేందుకు ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసేందుకు తెర లేపారని, బాబు మాయ మాటలకు మరోమారు మోసపోవద్దని హితవు పలికారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవ్వతాతలకు నెలకు రూ. 3 వేలు పింఛన్ ఇస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని

స్పష్టం చేశారు. పెద్దకడబూరు మండలంలో మొత్తం 7,729 మంది అవ్వతాతలు, వితంతువులు, వికలాంగులకు నెల రూ. 3 వేలు చొప్పున ప్రతి నెల ఒకటో తారీఖునే తలుపు తట్టి ఇచ్చే ఘనత దేశంలో ఒక్క జగన్ కే దక్కిందన్నారు. ఇందులో 92 కొత్త వారికి పింఛన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఆరు గ్యారెంటీల మోజుతో బాబుకు ఓటు వేస్తే మరోమారు మోసపోయినట్లేనని, మాట మీద నిలబడే వ్యక్తిత్వం చంద్రబాబుది కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి, ఎంపీపీ శ్రీ విద్య, జెడ్పీటీసీ సభ్యులు రాజేశ్వరి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, మాజీ ఎంపీపీ రఘురామ్, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రా రెడ్డి, ఉప సర్పంచ్ విజయేంద్ర రెడ్డి, కోస్గీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్లప్ప, సర్పంచులు చంద్రశేఖర్, ఇస్మాయిల్, నాయకులు గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, తిక్కన్న, ముక్కరన్న, జాము మూకన్న, ఎంపీడీఓ ప్రభాకర్, తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, ఈఓఆర్డి జనార్ధన్, ఆర్ ఐ మహేష్, ఆయా గ్రామాల పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఖాతాల్లో రూ.4.78 కోట్ల రూపాయలు జమ

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు : అర్హులై ఉండి వివిధ సంక్షేమ పథకాల క్రింద సంక్షేమ పథకాల లబ్ధి పొందని 3089 మంది లబ్ధిదారులకు ద్వైవార్షిక 5వ విడత నగదు మంజూరు ద్వారా రూ.4.78 కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తెలిపారు. శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి నవరత్నాలు ద్వైవార్షిక 5వ విడత నగదు పంపిణీలో భాగంగా అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని రాష్ట్రంలోని 68,990 మంది లబ్ధిదారలకు రూ.97.76 కోట్ల రూపాయలను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి గారు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయు ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, పత్తికొండ

శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి, నగర మేయర్ బివై.రామయ్య, జిల్లా స్థాయి అధికారులు, లబ్ధిదారుల తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రితో మాట్లాడారు. సంక్షేమ పథకాల లబ్ధి అందని వారిని జల్లెడ పట్టి గుర్తించాలన్న ముఖ్యమంత్రి మాటలను ఆదర్శంగా తీసుకొని అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు.. ఈకార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సలీం బాషా, బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, డిఎల్డిఓ బాలకృష్ణ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

భిక్షాటన చేసిన మున్సిపల్ కార్మికులు

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కళ్ళకు గంతలు కట్టుకొని మున్సిపల్ కార్మికులు బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. శుక్రవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 3వ రోజు కర్నూలు కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ కార్మికులు ఆందోళన చేపట్టారు. నగర ప్రధాన కార్యదర్శి జి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు మనోహర్ మాణిక్యం, జిల్లా కార్యదర్శి మునెప్ప, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మద్దిలేటిలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులపై చిన్న చూపు చూస్తోందని, ఇచ్చిన మాటలు నిలపుకొని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సిపిఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు ఏవైతే సమస్యలు ఉన్నాయో సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సీపీఐ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఐటీ యూసీ నగర అధ్యక్షులు బి.వెంకటేష్, ఈశ్వర్, రాము, జయరాంరెడ్డి, నల్లన్న, బతుకమ్మ, కార్మికులు బాబులాలు, పురుషోత్తం, రామాంజనేయులు, నాగశేషులు,స్వాములు, అయ్యరాజు,మాణిక్యం,ఏసన్న, శాలు,సవారి, నాగేంద్ర,శివలు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ ను విధుల నుండి తొలగించాలి

విశాలాంధ్ర - దేవనకొండ : దేవనకొండ మండల కేంద్రంలో జిల్లెడ బుడకల గ్రామ సచివాలయంలో ఏఎన్ఎంగా పనిచేస్తున్న మాదిగ శేకమ్మ మాదాపురం గ్రామంలో 104 అంబులెన్స్ 30/12/2023 న విజిట్ లో భాగంగా విధులు నిర్వహిస్తు, కట్టమీద కూర్చుని తనతో పాటు తోటి ఉద్యోగులు కూర్చుని విధులు నిర్వహిస్తుండగా, ఆ గ్రామానికి చెందిన ఆశ వర్కర్ బోయ లక్ష్మి అనే మహిళ ఏఎన్ఎం షేకమ్మ ని ఆ గ్రామ ప్రజల ముందు తోటి ఉద్యోగస్తుల అందరి ముందు అవమానపరుస్తూ హేళన చేస్తూ నీవు మాదిగ దానవు ముందు కట్ట దిగి ఉద్యోగం చేయి ఈ కట్ట మీద కూర్చునుటకు ఏ అర్హత ఉంది నీవు మాకంటే తక్కువ కులానికి చెందిన దానివి అని నీవు నేల మీద కూర్చుని పనిచేయాలి అని కులం పేరుతో దూషించింది. అదేవిధంగా జిల్లెడ బుడకల గ్రామ సచివాలయంలో గ్రామ సభలో 02/01/2024 తారీకున కూడా ఆ

ఆశ వర్కర్ తన భర్త బోయ కౌలిట్లయ్య ను పిలిపించి అందరి ముందు ఏఎన్ఎం షేకమ్మ ను బోయ కౌలిట్లయ్య ఒక మహిళ అని చూడకుండా తనకు నోటికి వచ్చినట్టు మాట్లాడుతూ చూపుడువేలు చూపిస్తూ నేను ఇలానే మాట్లాడతా నువ్వు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో ఏం చేసుకుంటావో చేసుకో అని బెదిరింపులకు గురి చేశాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు దీని పరిగణంలోకి తీసుకొని బుధవారం బాధితురాలు షేకమ్మ తో దేవనకొండ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయించారు. అదేవిధంగా శుక్రవారం దేవనకొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్ విజయ భాస్కర్ మరియు డాక్టర్ అస్సావుల్లా కి మాదాపురానికి చెందిన ఆశ వర్కర్ బోయ లక్ష్మి పై విధుల నుండి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ దేవనకొండ మండల ఇంచార్జ్ చెన్నకేశవ మాదిగ, ప్రధాన కార్యదర్శి హరి మాదిగ, సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగాన్ని కాపాడాలి

చేతి వృత్తి దారుల సమాఖ్య ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు

విశాలాంధ్ర - కర్నూలు : 2024 సం "నూతన క్యాలెండర్ "ను చేతి వృత్తి దారుల సమాఖ్య ఎపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.మాధవ స్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య తో కలిసి సీ ఆర్ భవన్‌లో విడుదల చేశారు. అనంతరం కె.రామాంజనేయులు మాట్లాడుతూ వ్యవసాయ రంగం తర్వాత కీలక పాత్ర పోషిస్తున్న చేనేత రంగం విదేశీ వస్త్ర బహిష్కరణలో దేశ స్వాతంత్ర పోరాటం లో బ్రిటిష్ దొరలను వెళ్లగొట్టడానికి స్ఫూర్తి నిచ్చిందన్నారు. చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి. మాధవ స్వామి మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జనవరి 20,21తేదీల్లో మంగళగిరి లో జరిగే రాష్ట్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ లో చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని, క్యాలెండర్ కు ప్రకటన ఇచ్చి సహకరించిన వారికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం. కారన్న, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. రంగనాథ్, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. జగన్నాథ్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి మహేష్,నగర కార్యవర్గ సభ్యులు యు. కుమార్,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎస్. గిడ్డమ్మ, జిల్లా నాయకురాలు అమనాబి, ఏ ఐ టీ యు సి జిల్లా నాయకులు ఈశ్వర్, నల్లన్న, ఏ ఐ వై ఎఫ్ నగర కార్యదర్శి బీసన్న పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు ఉరితాళ్లు బిగించుకుని నిరసన

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : రాష్ట్ర ప్రభుత్వం మొండితనాన్ని వీడి మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ ఏఐటీయూసీ ఐఎఫ్టియు, సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో 11వ రోజు సమ్మె శిబిరంలో గొంతుకు ఉరి తాడులు బిగించుకుని నిరసన వ్యక్తం చేయడం జరిగిందని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ఏఐటియుసి తాలూకా సహాయ కార్యదర్శి జి.రంగన్న, సిఐటియు పట్టణ కార్యదర్శి రాముడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు వీరేష్ సహాయ కార్యదర్శి విజయేంద్ర, ఏఐటియుసి, ఐఎఫ్టియు, సిఐటియు మున్సిపల్ కార్మికులు ఎల్లప్ప, కవుల్ రాజ్, లక్ష్మణ్,నాగప్ప,అల్లా బకాష్, ప్రతాప్,ఫకీర్ సాబ్, ఉరుకుందు,కేశన్న నల్లారెడ్డి, నాగరాజు, ఇస్మాయిల్, రవి, మల్లికార్జున, మునేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా..... ఎస్సై నల్లన్న.

విశాలాంధ్ర - కల్లూరు : స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఎవరైనా నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఉలిందకొండ ఎస్సై సి.నల్లప్ప హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం మండల పరిధిలోని ఉలిందకొండ పోలీస్ స్టేషన్‌లో ఆయా గ్రామాల నుండి వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలతో ఎస్సై మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్నాయని రౌడీ షీటర్లు ,నేర గాళ్లు సత్ప్రవర్తనతో మెలిగి జీవనం సాగించాలని స్టేషన్ పరిధిలో ఉన్న 22 గ్రామాల్లో 35 మంది రౌడీ షీటర్లు ఉన్నారని వారి కదలికలపై నిత్యం పోలీస్ నిఘా ఉంటుందని సూచించారు. మహిళా చట్టాలను ఎవరైనా చూస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ఇల్లీగల్ వ్యాపారాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాత్రి వేళల్లో ఇసుక ఎర్రమట్టిని అధికారుల కళ్ళు కప్పి కొంతమంది తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పథకం ప్రకారం దాడులు చేసి వాహనాలను పట్టుకొని సీజ్ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ బెదిరింపులకు తలొగ్గం

తలలు బాదుకుంటూ నిరసన తెలిపిన అంగన్వాడీలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రాష్ట్రంలో ప్రభుత్వము బ్రతికే ఉంటే న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ ప్రభుత్వ దిష్టిబొమ్మ వద్ద కూర్చొని అంగన్వాడీలు తలలు బాదుకుంటూ నిరసన తెలిపారు. అంగన్వాడీలు చేస్తున్న చట్టబద్ధమైన సమ్మె శుక్రవారం 25 రోజుకు చేరింది. తొలుత కర్నూలు ధర్నా చౌక్ వద్ద ప్రభుత్వం పాడే కట్టి నిరసన తెలిపే కార్యక్రమం చేయకూడదని పోలీసులు అడ్డుకున్నారు. మహిళలు పోలీసుల ను అడ్డుకుని అధికారులు, పోలీసులు మా వేతనాలు మా గ్రాచుటీ సమస్యల తోపాటు ఇతర డిమాండ్లను తీర్చితే వెంటనే సమ్మెను విరమిస్తామని, ప్రభుత్వంతో చర్చించి మా కోర్కెలు తీర్చాలని పోలీసులకు బదులిచ్చారు. దీంతో పోలీసులు వెనుతిరిగారు. ప్రభుత్వం అంగన్వాడీలను బలవంతంగా బెదిరించి పని చేయించుకోవాలని చూడటం మూర్ఖత్వమని, డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు తలవగ్గేది లేదని అంగన్వాడి సమ్మె జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు హెచ్చరించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప,సిఐటియు జిల్లా నాయకులు ఏం.గోపాల్, నగర నాయకులు కే.సుధాకరప్ప, ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి మారేళ్ల విజయ్, రామకృష్ణ, రఫిక్ అహ్మద్, ఏఐటీయూసీ కార్యదర్శి చంద్రశేఖర్ లు ప్రభుత్వ దుర్మార్గ చర్యను తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే అంగన్వాడీల ఉద్యమం రావణ కాష్టంగా మారుతుందని జరగబోయే తీవ్ర పరిణామాలకు జగన్ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని జేఏసీ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు బి రేణుక, పద్మజ, పుష్ప, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఆందోళనలు

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : అంగన్ వాడి సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె, ఆందోళన విరమించరని, సిపిఐ. సీపీఎం.జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, వీర శేఖర్ సిఐటియు మండల కార్యదర్శి అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంగన్ వాడి కార్యకర్తలు, ఆయాలు ప్రధాన వీధుల గుండా ర్యాలీగా తరలివచ్చి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు, ఎంపీడీవో కార్యాలయం దగ్గర,బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు యూసుఫ్ భాష, సూరి అంగన్వాడి యూనియన్ నాయకులు లతా, రసూల్ బి,మబున్ని, విజయలక్ష్మి ,రాజమ్మ, లక్ష్మీదేవి ,వెంకటలక్ష్మి, ఎర్రమ్మ,విజయలక్ష్మి,అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు

విశాలాంధ్ర - ఆదోనిటౌన్ : సమ్మెలో పాల్గొంటున్న అంగన్వాడీ ఉద్యోగులకు నోటీసులు ఇస్తామని బెదిరిస్తున్నారని ఇలాంటి తాటాకు చప్పుళ్ళకు బెదిరేదే లేదని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర సమితి సభ్యులు గౌసియాబీ, జిల్లా సమితి సభ్యులు జానకి, సిఐటియు నాయకులు వెంకటమ్మ అన్నారు. శుక్రవారం 25వ రోజు సమ్మెలో భాగంగా నోటీసులు పోలిన ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.సుదర్శన్ ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు ఏ. విజయ్ సిఐటియు నాయకులు పి.ఎస్. గోపాల్, తిప్పన్న, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు ఈరమ్మ,శారద, ప్రభావతి, గీత, శాంతి, సరోజ, పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు టీడీపీ మద్దతు

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాలలో మునిసిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. శిబిరం దగ్గరకు వచ్చి టిడిపి నాయకులు ఫిరోజ్, సుధాకర్, తాటికొండ బుగ్గ రాముడు తదితరులు వచ్చి మద్దతు తెలపడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్, పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, మున్సిపల్ పారిశుధ్యకాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంజిత్, ప్రతాప్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాలలో మూడవరోజు మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం దగ్గర నుండి సంజీవ నగర్ గేట్ శ్రీనివాస్ సెంటర్ వరకు ర్యాలీగా పోయి అక్కడ రాస్తారోకో నిర్వహించి అనంతరం రాజ్ థియేటర్ మీదుగా పద్మావతి నగర్ ఆర్చి దగ్గర నుండి మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న శిబిరం దగ్గరికి చేరుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల

పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని, ఎమ్మెల్యేలు ఎంపీలు, మంత్రులు వారి వేతనాలు లక్షలకు లక్షలు పెంచుకోవడం జరుగుతుందని కానీ సంపదను సృష్టించే కార్మికుల కనీస వేతనాలు అమలు చేయాలంటే వారికి మనసు రావడం లేదన్నారు. మున్సిపాలిటీలలో గత 30 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలంటే మనసు రావడం లేదని, అదే విధంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటే చేతులు రావడం లేదని, కార్మికుని అవసరాలకు నిత్యవసర సరుకులు పెరుగుదలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తే గాని కార్మికుని కుటుంబాలు గడవవన్నారు. ఇలా అనేక సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జేఏసీని చర్చలకు పిలిచి సమ్మె ఉధృతం కాక మునిపే సమస్యలు పరిష్కారం చేయాలన్నారు లేని ఎడల ఇంకా పెద్ద ఎత్తున ఈ సమ్మెను తీసుకుపోతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మునిసిపల్ పారిశుద్ధ కాంట్రాక్టు కార్మికులు శివరాముడు మస్తానయ్య మద్దయ్యతో పాటు మహిళలు, యువ కార్మికులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు ఎవ్వరూ అడ్డుకోలేరు

విశాలాంధ్ర - నంద్యాల: జగన్ ఎమ్మెల్యే, ఎంపిలను మార్చినంత మాత్రాన టిడిపి గెలుపును అడ్డుకోలేరని మాజీ మంత్రి, టిడిపి నంద్యాల ఇంచార్జ్ ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజల నుంచి వస్తున్న వ్యతరేకతను దృష్టిలో ఉంచుకుని వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామాలు చేస్తున్నారని, వైసీపీలోని చాలా మంది ఎంపీలు తమ రాజకీయ భవిష్యత్తు ఎలా ఉంటుందో వారికే అర్ధంకాక ఆవేదనతో ఉన్నారని, జగన్ ఇప్పటి వరకు 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు మార్చడని, జగన్ రెడ్డిని నమ్ముకుంటే రాజకీయ భవిష్యత్తు అంధకారమే అని భావించి పార్టీ మరే ప్రయత్నాలు ముమ్మరం చేసుకుంటున్నారని తెలిపారు. వైసీపీ

అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీ అభివృద్ధి పదేళ్ల వెనక్కి నెట్టబడిందన్నారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలు కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బలిజ సంఘం నాయకులు కామిని మల్లికార్జున, టీడీపీ నాయకులు చంద్ర రెడ్డి, రాంగోపాల్ రెడ్డి పి.డి హుస్సేన్ పిట్టల మాదార్ సా తదితరులు పాల్గొన్నారు.

ద్వైవార్షిక నగదు మంజూరుతో జిల్లాకు రూ 4.02 కోట్ల లబ్ధి

విశాలాంధ్ర - నంద్యాల: సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ధి పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 2,585 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.4.02 కోట్లు జమ చేశామని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా తెలిపారు. శుక్రవారం నవరత్నాలు, ద్వైవార్షిక నగదు పంపిణీ కార్యక్రమం ద్వారా ఆగస్టు 2023 నుండి డిసెంబరు 2023 వరకు సంక్షేమ పథకాలకు సంబంధించి వివిధ కారణాల చేత లబ్ధి పొందని 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్ల రూపాయలను నేడు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేసిన సీఎం వైఎస్. జగన్

కార్యక్రమాన్ని కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారుతో పాటు ఎంఎస్ఎంఇ డైరెక్టర్ ఖాజీ మౌలానా అబ్దుల్ కలామ్, బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ పుల్లయ్య, డిఆర్డిఏ పీడి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా మాట్లాడుతూ నవరత్నాలు ద్వారా వివిధ సంక్షేమపథకాలకు సంబంధించి ఆగస్టు 2023 నుండి డిసెంబరు 2023 వరకు అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ధి పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 2,585 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.4.02 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేసారన్నారు.అనంతరం రాష్ట్ర మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా,ఎంఎస్ఎంఇ డైరెక్టర్ ఖాజీ మౌలానా అబ్దుల్ కలామ్,బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, డిఆర్డిఏ పీడి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, తదితరులు లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.

భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

విశాలాంధ్ర - డోన్ రూరల్: గ్రామ సభలలో భూ సమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని తహశీల్దార్ విద్యాసాగర్ అన్నారు. మండలంలోని ఎస్. గుండాలలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో విద్యాసాగర్ మాట్లాడుతూ భూ రీసర్వేలో సాగులో ఉన్న రైతుల సమస్యలు, భూముల క్రయవిక్రయాల యజమానుల ఆన్లైన్, భూ కొలతలలో తేడాలు వంటి పలు సమస్యలు గ్రామసభలలో చర్చించి నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో గోవిందు, వీఆర్ ఏ లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జేపీసీ క్యాంపులకు తప్పనిసరి

విశాలాంధ్ర -వెలుగోడు : ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు తప్పనిసరిగా వైద్యులు హాజరు కావాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ జిల్లా వైద్యాధికారి జఫ్రుల్లా అన్నారు.వెలుగోడు పట్టణంలో ని సిహెచ్సి ని ఆయన శుక్రవారం సందర్శించారు. ల్యాబ్, డెలివరీ, ఆరోగ్యశ్రీ, ఒపి విభాగాల గదులను పరిశీలించారు. పేషెంట్లను వైద్యం ఎలా అందుతుందని, డాక్టర్లు ఎలా చూసుకుంటున్నారని వివరాలు అడిగారు. అన్ని రకాల పరీక్షలు ఆసుపత్రిలోనే చేయాలని, బయటకు పంపించ వద్దని ఆదేశించారు. ఎక్స్ రే మిషన్ ఫిబ్రవరి లో వస్తుందని తెలియజేసారు.మెడికల్ ఆఫీసర్ డా.వేణుగోపాల్ జిల్లా అధికారికి అన్ని వివరాలు తెలిపారు.కార్యక్రమంలో వైద్యులు సమివున్నిషా, సులోచన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శనగపంటలో పంటకోత ప్రయోగం

విశాలాంధ్ర-పాణ్యం : మండల పరిధిలోని అనుపురు గ్రామంలో సర్వేనెంబర్ 256,307, 443, 445లో శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, ఏవో జయప్రకాష్‌రెడ్డి పర్య వేక్షణలో శనగపంటలో పంట కోత ప్రయోగం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు రైతులు పాటించి మోస్తరుగా దిగుబడి సాధించడం జరిగిందన్నారు. అనంతరం ఈపంటనమోదు కార్యక్రమం వ్యవసాయ అధికారులు తనిఖీ క్షేత్రస్థాయిలో చేశారు. కార్యక్రమంలో ఎస్బిఐ ఇన్సూరెన్స్ ఏజెంట్ శరత్, ఏఈవోలు, విహెచ్ఏ,ఎంపీఓలు,వీఆర్ఏలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన చండీయాగం

విశాలాంధ్ర -బనగానపల్లె : మండల పరిధిలోని నందవరంలో వెలసిన చౌడేశ్వరి అమ్మవారి చండీయాగం చౌడేశ్వరిమాత దీక్ష విరమణ శుక్రవారం నుండి ఆదివారం వరకు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాణాధికారి రామానుజన్ తెలిపారు.ఇందులో భాగంగా మొదటిరోజు శుక్రవారం చండీయాగం,సాయంత్రం అమ్మవారి పల్లకిసేవ ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా నందవరం గ్రామనికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర -కోవెలకుంట్ల : మండల కేంద్రమైన కోవెలకుంట్ల సచివాలయం-3 పరిధిలో చాకలి నాగన్న (40) అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో మృతి చెందాడు. వైఎస్ఆర్ బీమా కింద తక్షణమే నామినికి రూ.10 వేలను అందజేశారు. ఈ.ఓ.ఆర్.డి రాధిక,ఉప సర్పంచ్ సూర్య నారాయణరెడ్డి,పార్టీసచివాలయ కన్వీనర్లు దశరథరామిరెడ్డి, శివారెడ్డి, పద్మావతమ్మ, మరియు సచివాలయం వెల్ఫేర్ పూర్ణచంద్ర పాల్గొన్నారు.

క్రిస్టియన్లను నిలువునా మోసం చేసిన జగన్‌రెడ్డి

విశాలాంధ్ర -నంద్యాల: క్రిస్టియన్లను సీఎం వైఎస్ జగన్ రెడ్డి నిలువునా మోసం చేశారని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆరోపించారు. నంద్యాల బొమ్మలసత్రంలోని అంబేడ్కర్ విగ్రహంఎదుట ఏపీ టీడీపీ క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాసు, ఉపాధ్యక్షుడు బాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది వెదుర్ల రామచంద్ర రావు, క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్, బుడగ జంగాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీడీపీ 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు, యూత్ నాయకులు మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో క్రిస్టియన్లను నిలువునా మోసం చేసిన జగన్‌రెడ్డి పాలనపై ప్రజలు విసుగు చెందారని ఆరోపించారు. ఆయనను ఇంటికి సాగానంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు.

టీడీపీలో ముస్లింలు చేరిక

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : గోనెగండ్ల మండలంలోని ఎర్రబాడు గ్రామానికి చెందిన తటస్థ ముస్లిం కమ్యూనిటీకి చెందిన మౌలా, మొహమ్మద్, బిలాల్, మోదీన్,షెక్షా, మదార్‌వలి, మబ్బాషా, బడే సాబ్, కటిక చంద్, పెద్ద



బాషా,సాదీరసూల్, ఖాసీంవలి, అల్లావలి, కోటమాబ్బాషా, రఫీ, షేక్షావలి, కటిక మాబ్బాషా, సుభాన్, ఇమామ్ సాబ్, బడేసాబ్, షరీఫ్ తదితర 50 కుటుంబాలు ఎర్రబాడు పార్టీ నాయకులు శ్రీనివాసులు, గోనెగండ్ల మండల టీడీపీ అధ్యక్షులు నజీర్‌ల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీఉపాధ్యక్షులు డా.బి.వి.జయనాగేశ్వరరెడ్డి సమక్షంలో శుక్రవారం పార్టీలోకి చేరారు. చేరిన వారికి బీపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎస్టీయూ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- ఆస్పరి : మండల కేంద్రంలోనే స్థానిక ఎమ్మార్సీ భవనం నందు ఎస్టీయూ క్యాలెండర్, డైరీనీ ఎంఈఓ-1 రాజేంద్రప్రసాద్, ఎంఈఓ-2 తిరుమలరావు, ప్రత్యేక ఆహ్వానితులు తంగరడోన హైస్కూల్ హెడ్ మాస్టర్ కాశీ విశ్వనాథ శాస్త్రీల చేతుల మీదుగా శు

క్రవారం ఆవి ష్కరించారు. ముందుగా ఎస్టీయూ నాయకులు ముఖ్య అతిథులను ఘ నంగా సత్కరించారు. అనంతరం ఎస్టీయూ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ పి.నాగేంద్రప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లా డుతూ విద్యాశాఖలో తలెతుతున్న సమస్యలు పరిష్కరించడంలో ఎస్టీయూ ఎల్లప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమ ధ్యేయంగా ఉద్యమాలు చేస్తూ ఎస్టీయూ పనిచేస్తుందన్నారు.

వందవగలి లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర -హొలగుంద : వందవాగలి మండల పరిషత్ ప్రాథమికోన్నత కన్నడ పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థినిలకు శుక్రవారంముగ్గుల పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల పీసీచైర్మన్ భీమ లింగప్ప మరియు వైసీపీ నాయకులు మేలిగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హెచ్ వై.శేషాద్రి, ఉపాధ్యాయులు కలాంభాష, ఎన్.ఈరన్న, సుమిత్రబాయి, కె.జంబునాత, సుమలత, నాగవేణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హెచ్‌వై.శేషాద్రి బహుమతులు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఎంతో గాను ఉపయోగపడతాయన్నారు.తరువాత విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు. పాఠశాల చైర్మన్ మరియు వైసీపీ నాయకులు మే లగిరి విద్యార్థుల మధ్యాహ్న భోజనాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీనాయకుడు జయన్న వాలంటరీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలకు చేరిన ఆడుదాం ఆంధ్ర కిట్లు

విశాలాంధ్ర - కల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాతమ్మకంగా చేపట్టిన ఆడు దాం ఆంధ్ర క్రీడల కిట్లను మండల హెడ్ క్వాటర్ నుండి గ్రామీణ ప్రాంతాలలోని సచివాలయాలకు పంపిణీ చేసినట్లు సూపర్నిడెంట్ చంద్రశేఖరరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు- 30, పురుషులకు -13 కిట్లు వచ్చాయన్నారు. 19 సచివాలయాలో 19 క్రీడామైదానంలో క్రీడలు ఆడుతున్నట్లు తెలిపారు.టీషర్టులు- 1,710, టోపీలు-1,710 వచ్చాయన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి కిట్లును అందించినట్లు తెలిపారు.ఆడుదాం ఆంధ్ర క్రీడలలో ప్రతిఒక్కరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పంచాయితీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర- నందికొట్కూరు: తమ హక్కుల సాధన కోసం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఇంజనీరింగ్ కార్మికులు పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులు గత కొన్ని రోజుల నుంచి సమ్మె చేయడం జరుగుతుందని వారి సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లానాయకులు రఘురామమూర్తి డిమాండ్ చేశారు. వారి సమ్మెకు మద్దతుగా ఏఐటీయూసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు.

ఆత్మకూరు రూరల్ : యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా నంద్యాల జిల్లా ఆత్మకూరు తాలూకా మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె మూడోరోజుకు చేరుకుంది. ఆత్మకూరు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి అహమ్మద్ హుస్సేన్, సీపీఐ తాలూకా నాయకులు ప్రతాప్, కొత్తపల్లి మండల కార్యదర్శి కే వెంకట శివుడు, ఏఐటీయూసీ నాయకులు చాంద్‌బాషా, లల్లు, మాభాష, షబ్బీర్, ఖాదర్ వలీ, జాకీర్, పుల్లయ్య, నాగన్న, సయ్యద్, మహిళా సమైక్య తాలూకా కార్యదర్శి ముర్తుజాబి, మున్సిపల్ వర్కర్స్ నాయకులు ఏ.బిసన్న, ఎం.నాగరాజు, రాజు, కటారి బాబు, శంకర్రావు పి.దొరస్వామి, ఎం.బి నాగన్న,జి. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారం టీడీపీదే... కోట్ల రాఘవేంద్రరెడ్డి

విశాలాంధ్ర- ఎమ్మిగనూరు : 2024 సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని మాజీ కేంద్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి తనయుడు టీడీపీ యువ నేత కోట్ల రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం ఆదోనిలో ఓ కార్యక్రమంలో పాల్గొనదానికి వెళుతున్న కోట్ల రాఘవేంద్ర రెడ్డిని మార్గ మధ్యలో ఎమ్మిగనూరు శివారులో పార్టీ నేతలు టీడీపీ అధికార ప్రతినిధి పరమేశ్వర రెడ్డి, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, మల్కాపురం పురుషోత్తమ రెడ్డి, మైనార్టీ నాయకులు ఆఫ్గాన్ వలి భాష తదితరులు కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీ అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ చట్టాన్ని తీసుకవస్తాం

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్ : తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ప్రతి కుటుంబానికి వరమని టీడీపీ శ్రీశైలం నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సాయిబాబా నగర్ లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రవేశపెట్టిన పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరికి భరోసా అని తెదేపా శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం

తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఆడబిడ్డ కు నెలకు రూ.1500లు, చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు, ప్రతి రైతుకు ఏడాదికి, రూ.20వేలు, నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు రూ.3 వేలు, నిరుద్యోగ భృతి, ఇంటింటికి తాగునీటి కులాయి కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా బీసీ వర్గాలపై దాడులు ఎక్కువయ్యాయని, టిడిపి మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల్లో చెప్పిన విధంగా రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్, మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, వంగాల శివరాంరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కలిముల్లా, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి నాగుర్ ఖాన్, కొప్పరపు రవి ప్రసాద్, కోయ హోటల్ మున్నా, రామ్మూర్తి, సతీష్, రమేష్ గౌడ్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్య..వితంతు పెన్షన్ చెల్లించాలి

విశాలాంధ్ర -బనగానపల్లె: వృద్ధాప్య.. వితంతువు పింఛన్లకు సంబంధించిన నగదు వెంటనే చెల్లించాలని జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగ రాముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎరుకలపేటలో 5 తేదీ వచ్చిన పింఛన్ నగదు లబ్ధిదారులకు ఇంతవరకు ఇవ్వకపోవడంతో వృద్ధులు, వితంతు పెన్షన్ దారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. సీఎం జగన్ జనవరి 1న రూ.3వేలు ఇస్తానన్న పెన్షన్ 5 వచ్చిన ఇవ్వలేదని విమర్శించారు. వెంటనే పెన్షన్ నగదు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అంగన్వాడీల నిరసన దృశ్యమాలిక

వెలుగోడు : మోకాళ్లపై నమస్కారంతో నిరసన

చాగలమర్రి :పొర్లు దండాలతో నిరసన

కోవెలకుంట్ల :తహసీల్దార్ కార్యాలయం ఎదుట వంటవార్పు

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర- నందికొట్కూరు: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీర్చిదిద్దడం జరుగుతుందని వైసీపీమండల అధ్యక్షులు రవి యాదవ్ అన్నారు. శుక్రవారం బిజినవేములలో జగనన్న ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోలన్నారు. సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి, ఎంపీడీవో శోభ రాణి, ఎంపీటీసీ జ్యోతి పబ్బుతి రవి, వైసిపి నాయకులు మహమ్మద్ రఫీ, శ్రీనివాసులు, శివలింగం, నాగరాజు, వెంకటేశ్వర్లు, బాలీశ్వరయ్య, అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కర్నూలు : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం,ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికే నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు.75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రస్థాయి 75వసంతాల వజ్రోత్సవ వేడుకలు కర్నూలు మున్సిపల్ ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈనెల 12,13 తేదీల్లో భారీఎత్తున జరుగునని జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యస్. గోకారి టి.కే జనార్ధన్‌లు తెలిపారు. లక్ష మొక్కలు నాటే కార్యక్రమం 4,5,6 తేదీలలో జరుగు తుందన్నారు.7న ఆదివారం ఉదయం 10 గంటలకు సలాం ఖాన్ ఎస్టీయూ భవనంలో జిల్లాస్థాయిలో మహిళా ఉపాధ్యాయులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశామని,జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నాణ్యమైన భోజనం అందించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీపీ నారాయణ దాసు, ఎంపీడీవో కవితలు పాఠశాల సిబ్బందికి సూచించారు. శు

క్రవారం పట్టణంలోని చక్రాళ్ల రోడ్డులో ఉన్న అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని ఉత్తమ ఫలితాలు సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా కుమారి, వైసీపీ మండల కన్వీనర్ కారం నాగరాజు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చేతుల మీదుగా సిఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. వెంకటాపురం చెందిన చింతలచెరువు విజయభాస్కర్‌రెడ్డికి రూ.3 లక్షలు. శ్రీపతి రావు పేట గ్రామం చెందిన ప్రభాకర్‌రెడ్డికి రూ.2లక్షలు, ఆత్మకూరు పట్టణానికి చెందిన ప్రమీలమ్మకు రూ.2 లక్షలు, జయమ్మకి రూ.40 వేలు, న్యామతున్ బీకి రూ.30వేలు చొప్పున ఐదుగురికి రూ.7.70 లక్షలు సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల అందించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థికసాయం అందించినందుకు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బాబుకు స్వాగతం పలికిన బీసీ

విశాలాంధ్ర-బనగానపల్లె:రా..కదిలిరా ...సమర శంఖారావంలో భాగంగా కనిగిరిలో బహిరంగసభకు విచ్చేసిన తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు నాయుడుకి పుష్పగుచ్చంతో ఒంగోలు, నెల్లూరు,

పార్లమెంట్ల కో-ఆర్డినేటర్, పొలిటికల్ యాక్షన్ కమిటీ మెంబర్, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి స్వాగతం పలికారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదల వద్దకే వైద్యం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల వద్దకే వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని సర్పంచ్‌సరళ, ఉపసర్పంచ్ సూర్యనారాయణరెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కోవెలకుంట్ల 3వ గ్రామ సచివాలయంలో 2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ వైద్య సౌకర్యాలు పేదలకు కల్పించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో ప్రజలు పట్టణాలకు వెళ్లి వైద్యం పొందే వారిని, ప్రస్తుతం అలా కాకుండా ప్రజల వద్దకే వైద్యులువచ్చి ప్రజల ఆరోగ్యాన్ని చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి చంద్రశేఖర్ రావులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అందరికీ అన్యాయమే

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : అంగన్వాడీల వర్కర్స్ హెల్పర్లతో పాటు ప్రజలందరినీ దగా చేసిన వైసీపీ ప్రభుత్వానికి అందరూ బుద్ధి చెప్పాలని బీసీ ఇందిరమ్మ కోరారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ 25 రోజులుగా అంగన్వాడిలు నిరవధిక సమ్మెచేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీల నిరువధిక సమ్మెకు టీడీపీ మండల అధ్యక్షులు రామేశ్వర్‌రెడ్డి తో కలిసి ఆమె సంఘీభావం తెలిపారు. అంగన్వాడీలు పడుతున్న బాధలను కష్టాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. వీరివెంట నాయకులు కోటపాడు శివరామిరెడ్డి, చిన్నప రెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, విజయ్, తదితరులు ఉన్నారు.

యువగర్జనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బేతంచెర్ల: వాల్మీకి యువసేన ఆధ్వర్యంలో ఈనెల 20న కర్నూలులో జరిగే యువగర్జన సభను విజయవంతం చేయాలని వాల్మీకి యువసేన అధ్యక్షుడు వినోద్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి నాయిని రామకృష్ణ ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో బోయాలకు ఎస్టీ హోదాను పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చి, కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో బోయల సత్తా చూపిస్తామన్నారు. మండలంలోని బోయల అందరూ పెద్దఎత్తున తరలి వచ్చి యువగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ షీల్డ్ షీల్డ్ అందజేత

విశాలాంధ్ర- ఎమ్మిగనూరు : నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీనిలకంతేశ్వరస్వామి జాతర సందర్భంగా ఎమ్మిగనూరులోని వైడబ్ల్యూసీ గ్రౌండ్‌లో- అంతర్ రాష్ట్ర వైయస్సార్ క్రికెట్ టొర్నమెంట్‌లో 15వ రోజు మొదటి మ్యాచ్‌లో రాయచూరు టైటాని వర్సెస్ ఆర్కే టీమ్ మధ్య పోటా పోటీగా జరిగిన ఈ పోటీ లో మొదటి బ్యాటింగ్ చేసిన ఆర్కే టీమ్ 76 పరుగులు చేసినారు 8 ఓవర్లకు టీం, రెండో బ్యాటింగ్ చేసిన రైచూర్ టైటానిక్ ఓవర్స్ 7.4 బంతుల్లో విజయం సాధించారు.ఈ మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ ప్లేయర్ ను,షీల్డ్ షీల్డ్‌ను ముఖ్య అతిథిగా హాజరైన 1వ వార్డు కౌన్సిలర్ నగేష్ చేతులు మీదుగా మ్యాన్‌అఫ్‌ది మ్యాచ్ ప్లేయర్, షీల్డ్ ను అందజేశారు. ఆర్గనైజర్ డి .నజీర్ అహ్మద్, సభ్యులు సయ్యద్ చాంద్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పత్తికొండ:రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) 2024 క్యాలెండర్, డైరీని స్థానిక చదువుల రామయ్య భవనంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పి.

రామచంద్రయ్య, ఎస్టీయూ నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షే మానికి కృషి చేస్తూ, విద్యా వ్యతిరేక విధానాలపై, ఉపాధ్యాయుల హక్కుల సాధనకై ముందుండి ఉద్యమాలు చేస్తున్న ఏకైకసంఘం ఎస్టీయూ అన్నారు. ప్రగతిశీల భావాలతో నడుస్తూ సమ సమాజ నిర్మాణంలో ఎస్టియు పాలుపంచుకోవాలన్నారు.సామాజిక మార్పులో కీలకపాత్ర పోషించేది ఉపాధ్యాయులేనని, ఉపాధ్యాయులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వ హించాలని సూచించారు. ఎస్టీయూ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్స్ కొత్తపల్లి సత్యనారాయణ, నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి బలరాముడు, సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్, ఆర్థిక కార్యదర్శి మారుతి, నాయకులు చెన్నకేశవ రావు, కాశీవిశ్వనాథ్, నాగరాజు, మౌలేష్‌లు పాల్గొన్నారు.

అయోధ్య రామాలయ అక్షింతలు వితరణ

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : పట్టణంలోని గెలిచిన పెట్టు కాలనీలో అయోధ్య రామాలయం నుండి వచ్చిన అక్షింతలను శుక్రవారం వితరణ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు కునిగిరి నీలకంఠ,విజయ్ కృష్ణ,జిందే సాయికుమార్,ఈరన్న,రామకృష్ణ,లక్ష్మీకాంత్,కాశి,రాజశేఖర్ చేపట్టారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన అయోధ్య రామాలయ మందిరాన్ని ఈనెల 22న దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రారంభించడం జరుగుతుందని బిజెపి పట్టణ అధ్యక్షుడు జిందే సాయి కుమార్ తెలియజేశారు.భవ్యమైన అయోధ్య రామాలయ ప్రారంభోత్సవాన్ని కుటుంబ సమేతంగా ప్రారంభోత్సవం రోజు టీవీల్లో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించాలని, సాయంత్రం గం.6 లకు ఇండ్లలో దీపాలను వెలిగించాలని విజ్ఞప్తి చేశారు.